Eenadu రాజానగరం 23.07.2016

# ర్యాగింగ్ రహిత విశ్వవిద్యాలయంగా 'నన్నయ'

**వెలుగుబంద(రాజానగరం), న్యూస్‌టుడే:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ర్యాగింగ్ రహితంగా తీర్చిదిద్దాలని ఉపకులపతి ఆచార్య ఎమ్.ముత్యాలు నాయుడు కోరారు. జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) నాలుగో యూనిట్‌కు చెందిన విశ్వవిద్యాలయ కళాశాల, వృక్షశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఫ్యూచర్ కిడ్స్ పాఠశాల ఆర్థిక సహకారంతో రూపొందించిన యాంటీ ర్యాగింగ్ గోడ పత్రికను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్లతో స్నేహభావంతో మెలగాలన్నారు. ర్యాగింగ్ అనే పదం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వినిపించకుండా చేయాలన్నారు. దీనికి విద్యార్థులు, అధ్యాపకులు సహకరించాలన్నారు. ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ రవి మాట్లాడుతూ విద్యార్థులందరూ సత్ప్రవర్తనతో విద్యాభ్యాసం చేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య సురేష్‌వర్మ మాట్లాడుతూ ప్రాంగణంలో ఎక్కడైనా ర్యాగింగ్ జాడలు కనిపిస్తే వెంటనే గోడపత్రికలోని ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఉపకులపతి ముత్యాలునాయుడు

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.ఎస్.రమేష్, ప్రిన్సిపల్ కె.సుబ్బారావు, ఎ.మట్టారెడ్డి, అకడమిక్ డీన్ ఆచార్య ఎస్.టేకి, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ వెంకటేశ్వరరావు, కిరణ్‌చంద్ర, వలంటీర్ కె.సనత్‌కుమార్, ఫ్యూచర్‌కిడ్స్ పాఠశాల ప్రిన్సిపల్ రవీంద్రనాథ్, సమన్వయకర్త పద్మ తదితరులు పాల్గొన్నారు.

# Sakshi EastGodavari 23.07.2016



## అనూర్ ర్యాగింగ్ రహితం

యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ ముత్యాలు నాయుడు తదితరులు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం) : ఆదికవి నన్నయ యూనివర్సిటీ (అనూర్)ని ర్యాగింగ్ రహిత యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఉప కులపతి ఆచార్య ఎం. ముత్యాలునాయుడు విజ్ఞప్తి చేశారు. యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కలిగిస్తూ, ర్యాగింగ్ వలన వచ్చే అనర్థాలు, సమస్యలను వివరిస్తూ ముద్రించిన పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఉన్నత చదువులతో పోటీపడుతూ ఎంచుకున్న లక్ష్యాలను సాధించే దిశగా విద్యార్థులు పయనించాలన్నారు. తోటి విద్యార్థులను వేధింపులకు గురిచేసి, జీవితాన్ని అల్లరి చేసుకోవద్దని హితవు పలికారు. ఎన్‌ఎస్‌ఎస్, వృక్ష శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కల్పిస్తూ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల్లో కూడా సదస్సులను నిర్వహించడం హర్షణీయమన్నారు. ర్యాగింగ్ యూనివర్సిటీ ఎక్కడా లేకుండా ఉండేలా విద్యార్థులు సహకరించాలని రిజిస్ట్రార్ డాక్టర్ కేఎస్ రమేష్ అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం జీవితం విలువలను తెలియజేస్తుందని ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ రవి అన్నారు. యూనివర్సిటీలో ఎక్కడైనా ర్యాగింగ్ ఛాయలు కనిపిస్తే పోస్టర్‌లో పేర్కొన్న నంబర్లకు వెంటనే కాల్ చేయాలని ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి. సురేష్‌వర్మ సూచించారు. ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె. సుబ్బారావు, డాక్టర్ మట్టారెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ ఎస్. టేకి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కిరణ్‌చంద్ర, పీఓ డాక్టర్ ఆర్ఎస్ వరహాలదొర, వృక్ష శాస్త్ర విభాగం సమన్వయకర్త డాక్టర్ పద్మావతి, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# AndhraJyothi Rajanagaram 23.07.2016

### ఉద్యోగావకాశాల దిశగా...

## విద్యార్థులు పయనించాలి

### నన్నయ వీసీ ముర్రు ముత్యాలు నాయుడు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీసీ ముత్యాలునాయుడు

**రాజానగరం:** నన్నయ విశ్వ విద్యాలయం విద్యార్థులు విద్య, ఉద్యోగ అవకాశాల దిశగా పయనించాలని ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు పిలుపునిచ్చారు. ర్యాగింగ్ నిరోధంపై జాతీయ సేవా పథం నాల్గవ విభాగం, వర్శిటీలోని విద్యా కళాశాల, వృక్షశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ వర్శిటీలో ర్యాగింగ్‌కు తావు లేకుండా విద్యార్థులు వ్యవహరించాలన్నారు. రిజిస్ట్రార్ కెఎస్ రమేష్ మాట్లాడుతూ వర్శిటీలో ర్యాగింగ్ నిరోదానికి విద్యార్థు లంతా సహకరించాలన్నారు. దీనికి ఆర్థికసాయం అందించిన ఫ్యూచర్ కిడ్స్ స్కూడ్ డైరెక్టర్ రవి తోపాటుగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ పీవో ఆర్ఎస్ వరహాలదొర, వృక్షశాస్త్ర విభాగ సమన్వయకర్త డాక్టర్ పద్మవతిని వీసీ అభినందించారు. సమావేశంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య సురేష్‌వర్మ, విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొండ్రు సుబ్బారావు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టారెడ్డి, అకడమిక్ డీన్ అండ్ ఆర్ట్స్ కామర్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.టేకి, స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ వెంకటేశ్వరరావు, డాక్టర్ కిరణ్ చంద్ర, కోఆర్డినేటర్ కె.నవీన్ కుమార్, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# The Hans India

## Stay away from ragging, V-C cautions students

OUR BUREAU



*Adikavi Nannaya University V-C Prof M Mutyala Naidu releasing a poster on anti-ragging at his chamber in Rajamahendravaram on Friday*

**Rajamahendravaram:** Adikavi Nannaya University vice-chancellor Prof M Mutyala Naidu on Friday asked students not to spoil their career by resorting to ragging.

He released a poster on anti-ragging at his chamber here. Nannaya University NSS Unit-IV along with Botany department designed posters on anti-ragging. Future Kids School came forward to fund the university in printing the posters.

Addressing a meeting, the vice-chancellor said, "Ragging is not good for students and the institution." He asked seniors to create a student-friendly atmosphere for freshers on campuses. He said that students should focus on course completion and search for employment opportunities during their 2-year stay in the university.

Correspondent of Future Kids School Ravibabu said the ragging menace is more prevalent in professional colleges than degree colleges. NSS coordinator Prof Suresh Varma suggested to the students to dial the numbers displayed on the posters for immediate help.

BEd college principal Prof K Subba Rao, Science college principal Prof Matta Reddy, academic dean Prof Teki, Future Kids academic coordinator Padmavathi and others were present.

# Sakshi EastGodavari 23.07.2016

## నేడు 'నన్నయ'లో ఫ్రెషర్స్ డే

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం) : పాత, కొత్త విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణాన్ని తీసుకువచ్చేలా ఆదికవి నన్నయ యూనివర్సిటీలో శనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం. ముత్యాలునాయుడు తెలిపారు. ఎలికో సంస్థ ఎండీ డాక్టర్ దాట్ల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని శుక్రవారం ఆయన విలేకరులకు తెలియజేశారు. ర్యాగింగ్‌తో వచ్చే అనర్థాలు, ర్యాగింగ్ చేసే వారికి పడే శిక్షలను ఆయన విద్యార్థులకు వివరిస్తారన్నారు. ప్రముఖ తెలుగు సాహితీవేత్త, నటుడు చేగొండి వీరవెంకట సత్యనారాయణమూర్తి 'ఆంధ్ర సంస్కృతి వైభవం' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.